TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 110 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.14.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# పెట్టుబడులకు ముఖద్వారం హైదరాబాద్

**మౌలిక వసతులు, భద్రతకు ఢోకా లేదు : యూఎస్ఐఎస్పీఎఫ్ వార్షిక సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రపంచ స్థాయి విద్యా సంస్థలకు ఆహ్వానం..**

**రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లు పెడతామని వెల్లడి**

**హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టత**

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పై ముఖ్యమంత్రి ప్రజెంటేషన్**




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీసీసీలకు గమ్యస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక్తలను ఆహ్వానించారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావ రణం, భద్రతకు ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. అందువల్ల ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు హైదరాబాద్ ఉత్తమ గమ్యస్థానమని చెప్పారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వద్ధి రేటుతో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అనువైనదిగా ఉందన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్ షిప్ ఫోరం (యూఎస్ఐఎస్పీఎఫ్) సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పై ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు.

ప్రపంచ వేదికపై తెలంగాణ అభివద్ధికి దోహదపడుతున్న అంశాలను హైలైట్ చేయడంతో పాటు అమెరికా-ఇండియా వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ నిర్ణయాలను వివరించారు. అలాగే రైజింగ్ తెలంగాణలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూలమైన అంశాలు, భవిష్యత్ ప్రణాళికలు, ప్రభుత్వ ఆలోచనలను వారితో పంచుకోనున్నారు. హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం చేపడుతున్న గేమ్‌చేంజర్ ప్రాజెక్టులు, అమెరికన్ కంపెనీలకు భారత్ ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యం చేసే అంశాలను వివరించారు. ఇదే సందర్భంలో 'చైనా ప్లస్ 1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా నిలుస్తుందని, అలాంటి భవిష్యత్ ప్రణాళికలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని పలు కంపెనీల ప్రతినిధులకు వివరించనున్నట్టు సీఎంఓ వర్గాలు తెలిపాయి.

ప్రపంచ స్థాయి విద్యా సంస్థలకు ఆహ్వానం

మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో తెలంగాణలో గత 35 ఏండ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా%ౌ% పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని సీఎం గుర్తు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అందువల్ల ప్రపంచ స్థాయి విద్యా సంస్థలకు ఆహ్వానం పలుకుతున్నట్టు ప్రకటించారు.

దేశంలోనే నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ

ఈ సందర్భంగా గత 23 నెలల కాలంలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని యూఎస్ఐఎస్పీఎఫ్ ప్రతినిధులకు వివరించారు. మూసీ నదీ పునరుజ్జీవం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయ్, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్-త్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని సీఎం వివరించారు. చైనా ం1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందన్నారు.

ట్రెండ్ మార్చుతాం రోడ్లకు కంపెనీల పేర్లు పెడతాం

భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా పొలిటికల్ లీడర్ల పేర్లు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఈ ట్రెండ్ మార్చాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ఇకపై ప్రధాన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీ పేర్లు పెడతామని స్పష్టం చేశారు.

సీఎం విజన్‌పై టెక్ దిగ్గజాల ప్రశంసలు..

యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరం (యూఎస్ఐఎస్పీఎఫ్) సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజన్‌పై టెక్ దిగ్గజాలు ప్రశంసలు కురిపించాయి. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న సీఎం ఆలోచనలను అభినందించాయి. యూఎస్ఐఎస్పీఎఫ్ వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగం, ప్రజెంటేషన్ విశేష ఆదరణ పొందింది.

రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్

తెలంగాణను అభివద్ధి పథంలో నడిపిస్తూ అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా మార్చాలన్న సీఎం విజన్ అన్ని కోణాల్లో స్పష్టంగా ఉందని పలువురు టెక్ దిగ్గజాలు కొనియాడారు. 'సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా (బోల్డ్), సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది.' -జాన్ ఛాంబర్స్, సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం

గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం..

సీఎం ప్రజెంటేషన్ తర్వాత హైదరాబాద్ వేదికగా వచ్చే నెల డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్‌లో సమ్మిట్‌కు హాజరవుతామనిపలు అంతర్జాతీయ కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో ఎక్కువ మంది డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసు కోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం.' -డాక్టర్. ముఖేష్ ఆఘి, యూఎస్ఐఎస్పీఎఫ్ అధ్యక్షులు

# మరో ఇద్దరు వైద్యుల అరెస్ట్




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ బ్లాస్ట్ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మరో ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. వీరు అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయానికి చెందినవారని పోలీసులు చెప్పారు. పోలీసులు చెప్తున్న విషయంపై అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయం స్పందించింది. అరెస్టయిన డాక్టర్లతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేసింది. దీంతో తాజా పరిణామం కీలకంగా మారింది. ఇక దర్యాప్తు బృందాలు వెతుకుతున్న బ్రెజా కారును ఇదే యూనివర్సిటీలోనే కనుగొన్నాయి. ఢిల్లీ బ్లాస్ట్‌కు హ్యుందాయ్-ఐ20 కారు కారణమని నిఘా సంస్థలు గుర్తించాయి. దీనిని నడిపింది డాక్టర్ ఉమర్ అని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తుతో ముడిపడి ఉన్న మారుతి బ్రెజా కారును పట్టుకునేందుకు అధికారులు తీవ్రంగా గాలించారు. ఇందులో భాగంగా సదరు కారును అల్-ఫలాహ్ యూనివర్సిటీలో గుర్తించినట్టు వారు చెప్పారు. ఢిల్లీ పేలుడు ఘటన అనంతరం అల్-ఫలాహ్ యూనివర్సిటీ పేరు విస్తృతంగా వినిపిస్తున్న విషయం విదితమే.

ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించిన పోలీసులు

పేలుడుతో సంబంధమున్న ఫరీదాబాద్ ఉగ్రనెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు తీవ్రం చేశారు. ఇందులో భాగంగా టెర్రర్ మాడ్యుల్‌తో సంబంధమున్న జమ్మూకాశ్మీర్ వైద్యుడు డాక్టర్ ముజఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలంటూ వారు ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మంది అరెస్టయ్యారు. వారిలో ఒకరు డాక్టర్ ఆదిల్ కాగా.. ఆయన సోదరుడే డాక్టర్ ముజఫర్. నిందితుల విచారణలో భాగంగా ఈయన పేరు బయటకు వచ్చింది.

'అల్-ఫలాహ్'కు న్యాక్ షోకాజ్ నోటీసులు

ఢిల్లీలో పేలుడు తర్వాత అల్-ఫలాహ్ యూనిర్సిటీ పేరు విస్తృతంగా వినబడుతోంది. దర్యాప్తులో భాగంగా ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విషయాలూ బయటకు వస్తున్నాయి. ఇందులో భాగంగా ఢిల్లీ బ్లాస్ట్ ఘటన అనంతరం నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) విశ్వవిద్యాలయానికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అల్-ఫలాహ్ యూనివర్సిటీ చెల్లని, పాత సర్టిఫికెట్లు వాడుతూ తప్పుదారి పట్టిస్తోందని న్యాక్ ఆరోపించింది. తమకు గ్రేడ్-ఏ సర్టిఫికెట్ ఉన్నట్టు యూనివర్సిటీ తన వెబ్‌సైట్‌లో చూపించుకున్న కారణంగానే న్యాక్ ఈ చర్యలకు దిగింది. ఆ గ్రేడ్-ఏ సర్టిఫికెట్‌లు 2016, 2018లోనే చెల్లుబాటు ముగిశాయనీ, అయినప్పటికీ వాటిని ఇప్పటికీ వెబ్‌సైట్‌లో చూపించడం తప్పుదారి పట్టించే చర్యగా న్యాక్ పేర్కొన్నది. ఇందులో భాగంగా నోటీసులు ఇచ్చింది. యూనివర్సిటీపై ఎందుకు చర్యలు తీసుకోవద్దు? భవిష్యత్ అప్రూవల్‌లు రద్దు చేయొద్దా? యూజీసీ, ఎన్ఎంసీ, ఎన్‌సీటీఏ, ఏఐసీటీఏ వంటి సంస్థల గుర్తింపు నిలిపివేయకూడదా? అని తన నోటీసులో న్యాక్ పేర్కొన్నది.




# ఇద్దరికీ కీలకమే

## సీఎం రేవంత్‌రెడ్డికి, కేటీఆర్‌కు జూబ్లీహిల్స్ ప్రతిష్టాత్మకం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇద్దరు నేతలకూ కీలకమే.. రెండు పార్టీలకూ ప్రతిష్టాత్మకమే. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇటు అధికార పార్టీ కాంగ్రెస్‌కు, అటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు ముచ్చెమటలు పట్టించింది. ఆ రెండు పార్టీలకు వెన్నులో వణుకు పుట్టించింది. ఉప ఎన్నిక ఫలితం శుక్రవారం తేలనుండటంతో రెండు పార్టీలూ గెలుపుపై గంపెడాశలు పెట్టుకున్నాయి. బై పోల్‌లో గెలుపోటములు హస్తం, గులాబీ పార్టీలపై తీవ్ర ప్రభావం చూపనుండటమే దీనికి కారణం. ఉప ఎన్నిక జయాపజయాలతో రెండు పార్టీల్లో లెక్కలు, సమీకరణాలు మారిపోతాయనే చర్చ ఇప్పుడు సర్వత్రా కొనసాగుతోంది. సీఎం రేవంత్ – పీసీసీ అధ్యక్షుడి హోదాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చారు.

దాంతో సీనియర్లను కాదని పార్టీ అధిష్టానం ఆయనకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా రేవంత్‌కు అటు పార్టీలోనూ, ఇటు ప్రభుత్వంలోనూ ఢోకా లేకుండా పోయింది. ఇటీవల మంత్రుల మధ్య విభేదాలు పొడచూపినా సీఎం తన రాజకీయ చాణక్యంతో వాటిని సున్నితంగా పరిష్కరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధుల కొరత వేధిస్తున్నా గత బీఆర్ఎస్ హయాంలోని అప్పులు, వాటికి వడ్డీలు, ఇతరత్రా ఆర్థిక కష్టాల గురించి ప్రజలకు విడమరిచి చెప్పటం ద్వారా అధికార పార్టీ ప్రజల్లో వ్యతిరేకత రాకుండా జాగ్రత్తపడింది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చింది.

ఇక్కడ గెలవటం సీఎంకు, కాంగ్రెస్‌కు అత్యంత కీలకమైంది. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల అంశం హైకోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయస్థానం తీర్పు వెలువడిన వెంటన స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నది సీఎం వ్యూహంగా ఉన్నది. మరికొద్ది నెలల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎమ్‌సీ) ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవటం ద్వారా హైదరాబాద్‌పై పట్టు సాధించటం, తద్వారా జీహెచ్ఎమ్‌సీతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవలే నేతలకు దిశా నిర్దేశం చేశారు. అందుకే ఆయన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తన దృష్టినంతా బైపోల్‌పై కేంద్రీకరించి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను రంగంలోకి దించారు. అందువల్ల ఉప ఎన్నిక విజయంపై కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు.

ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కీలకంగా మారింది. ఒకరకంగా ఇది ఆ పార్టీకి జీవన్మరణ సమస్య అని చెప్పొచ్చు. 2014 నుంచి ఒకటీ అరా మినహా అన్ని ఎన్నికల్లోనూ విజయఢంకా మోగించిన ఆ పార్టీకి 2023 అసెంబ్లీ ఎన్నికలు పెద్ద షాకిచ్చాయి. ముచ్చటగా మూడోసారి గెలిచి, తెలంగాణలో రికార్డు సృష్టిద్దామనుకున్న గులాబీ దళం ఆశలపై ప్రజలు నీళ్లు చల్లారు. కారు పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఆ షాక్ నుంచి తేరుకోకముందే పార్లమెంటు ఎన్నికల రూపంలో బీఆర్ఎస్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచి (2001) ఎప్పుడూ లేని విధంగా ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకుండా చతికిలబడింది.

ఆ తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ బీఆర్ఎస్ తన సిట్టింగు సీటును కోల్పోయి మరింత డీలా పడింది. దీంతో ప్రస్తుత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవటం ద్వారా పోయిన ప్రతిష్టను కాపాడుకోవాలని, క్యాడర్‌లో జోష్ నింపాలని ఆ పార్టీ భావించింది. అయితే అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను వదిలి ప్రచారానికి రాకపోవటం, తండ్రి మరణం వల్ల మాజీ మంత్రి హరీశ్‌రావు క్యాంపెయిన్‌కు దూరంగా ఉండటం, గతంలో బీఆర్ఎస్ ప్రచారకర్తల్లో ఒకరుగా ఉన్న కవితను పార్టీ నుంచి బహిష్కరించటం తదితరాంశాలు గులాబీ పార్టీకి ప్రతికూలంగా మారాయి. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే ఉప ఎన్నిక బాధ్యత మొత్తాన్ని భుజాన వేసుకున్నారు. అందువల్ల ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో గెలుపోటములు బీఆర్ఎస్‌కు, కేటీఆర్‌కు అత్యంత ప్రతిష్టాత్మకం కానున్నాయి. మరి శుక్రవారం విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

# 'జల్‌జీవన్' గ్రాంట్లు కేంద్రం నిలిపివేత

మరిపెడ :అమృత్ తెలంగాణ: జల్ జీవన్ మిషన్ (జేజేఎం) గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడంతో రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకంలో ఔట్‌సోర్సింగ్‌పై నియమితులైన 352 మంది సిబ్బందికి 8 నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. దాంతో ఆ సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. నీటి నాణ్యతా విషయంలో బాగా పనిచేసినందుకు తెలంగాణ రాష్ట్రానికి అవార్డు వచ్చింది. ఇంత చేసినా సిబ్బందికి మాత్రం వేతనాలు ఇవ్వకుండా కేంద్రం తాత్సారం చేస్తోంది. గతంలో నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రామ్ (ఎన్ఆర్‌డీడబ్ల్యూపీ) కింద గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, వంటలు, ఇతర సౌకర్యార్థం సురక్షితమైన నీటిని అందించడా నికి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2009లో ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద అన్ని రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీటితోపాటు ప్రతి మనిషికి అవసరమైన 55ఎల్‌పీసీడీల నీటిని అందించాలని నిర్దేశించింది. 2019లో ఈ పథకం స్థానంలో కేంద్రం జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద వచ్చే గ్రాంట్లతో మిషన్ భగీరథ పథకం కింద ఏర్పాటు చేసిన తాగునీటి పరీక్షా కేంద్రాల్లో ఔట్‌సోర్సింగ్‌పై వివిధ విభాగాల్లో పనిచేసే 352 మందికి వేతనాలు ఇచ్చేవారు. తాజాగా కేంద్రం జేజేఎం మిషన్ గ్రాంట్‌ను రాష్ట్రానికి నిలిపివేయడంతో సిబ్బందికి వేతనాలు బంద్ అయ్యాయి. దాంతో ఉద్యోగుల జీవనం కష్టంగా మారింది. మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 150 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటున్నాయి. వీటిలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో మొత్తం 352 మంది ఔట్ సోర్సిం గ్‌పై పని చేస్తున్నారు. రాష్ట్రంలో డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయి లో, సబ్ డివిజన్ స్థాయి లో, రాష్ట్ర స్థాయిలో పని చేస్తున్నారు.

# అదిలాబాద్ మార్కెట్ యార్డులో పది రూపాయలకే భోజనం



రిబ్బన్ కట్ చేస్తున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



రైతులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో భోజన వసతి కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం ఆదిలాబాదు మార్కెట్ యార్డ్ లో ఇస్కాన్ ట్రస్ట్ సహకారముతో రైతులకు 10 రూపాయల మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే, డిసిసిబి అడ్డి భోజారెడ్డి రైతులకు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఇస్కాన్ వారి సహకారంతో పది రూపాయలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు బయట మార్కెట్ లో ఎక్కువ ధర ఉన్నందున తక్కువ ధరతో నాణ్యత, హైజీన్ గా ఇక్కడ భోజనం అందించడం జరుగుతుందన్నారు. అమ్మకాల కొరకు మార్కెట్ కు వచ్చిన రైతులకు, వారి వాహనాల డ్రైవర్ లకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఒక్క పూట భోజనానికి 35 రూపాయలు ఖర్చు అవుతున్నట్లు అంచనా వేసి, 15 రూ. మార్కెటింగ్ శాఖ కాంట్రిబ్యూషన్ తో, 10 రూ. ఇస్కాన్ ట్రస్ట్ కాంట్రిబ్యూషన్ తో, 10 రూ. రైతుల కాంట్రిబ్యూషన్ తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇస్కాన్ ట్రస్ట్ సహకారంతో ఈ రోజు ఆదిలాబాద్ మార్కెట్లో మధ్యాహ్న భోజనం కార్యక్రమం ప్రారంభించడం శుభపరిణామనని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఒకపూట భోజనం పెట్టే అవకాశం దొరికిందన్నారు. జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, ఇతర అధికారులు, ఇస్కాన్ ట్రస్ట్ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.



భూమి పూజ చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు కార్యాలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కార్యాలయ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి, నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేసి, ప్రజలకు సేవలు అందించడానికి కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని అన్నారు. నూతన కార్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యేలోపు అధికారులు విధులు నిర్వహించడానికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ సుజాత, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఈఈ పిఆర్ చందు జాదవ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



కలెక్టర్ కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి క్రీడా రంగంలో రాణించడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం స్థానిక న్యూ హౌసింగ్ బోర్డులోని మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల, కళాశాలలో జరిగిన క్రీడా వార్షిక ముగింపు వేడుకల్లో పాల్గొని, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభమవుతోందని, అదిలాబాద్, జాతర్ల, ఉట్నూర్‌లలో ఇప్పటికే క్రీడా పాఠశాలలు ఉన్నాయని గుర్తుచేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే ఐఐటి, నీట్, జెఈఈ వంటి పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రత్యేకంగా కోచింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. అదనంగా, వసతి గృహాల్లో మెనూ, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్టు కలెక్టర్ వివరించారు. వృద్ధులను ఓల్డ్ ఏజ్ హోమ్స్‌లో ఉంచకుండా గౌరవంగా చూసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడల్లో ఓడిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా, వచ్చే పోటీల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన పేదలకు అందిస్తాం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పక్కన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలుపై సంబంధిత అధికారులు అందరితో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నిటిని అర్హులైన నిరుపేదలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు మార్గ నిర్దేశం చేస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ ఏజెన్సీలో ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే గుత్తేదారును మార్చేందుకు వెనకడుగు వేయవద్దని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, వంతెనలు, గృహాలు, విద్యుత్ అందించి, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ కారణాల చేతనైనా అభివృద్ధి పనులు ఆగితే, వెంటనే తమ దృష్టికి తేవాలని తెలిపారు.

పథకాల ద్వారా పేదల అభ్యున్నతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసి పేదలకు అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో మంజూరైన ఇండ్లు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ మండలాలలో అటవీశాఖ తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఉన్న సమాచారాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. వివిధ ఇంజనీరింగ్ ఏజెన్సీల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణాలకు అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్మాణంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి అటవీ శాఖ పరిధిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తెలిపారు. మదనపు నిధులు అవసరం ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. సమావేశ అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిభాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రతి బిందువు అమూల్యం - ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణకు పునాది: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నీటి ప్రతి బిందువు అమూల్య మని, ప్రజల భాగస్వామ్యంతోనే స్థిరమైన నీటి వనరుల సంరక్షణ సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (జల్ సంచయ్ – జన్ భాగీదారీ) అమలులో భాగంగా నిర్వహించిన “మన బడి – మన నీరు” కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ కూడలి నుండి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్న అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో న్యూట్రీ గార్డెన్, ఇంకుడు గుంత, గిరిజన ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గది, వర్షపు నీటి నిల్వ గుంతలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ అత్యవసరమని, ప్రతి గ్రామం, ప్రతి పాఠశాలలో నీటి వనరులను కాపాడే దిశగా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు క్షీణిస్తున్న తరుణంలో వర్షపు నీటిని నిల్వచేసే ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, సోక్ పిట్‌లు నిర్మించాలన్నారు. నీటి ప్రతి బిందువు అమూల్యం. ఈ రోజు మనం సంరక్షిస్తేనే రేపటి తరాలకు అందించగలుగుతా మని తెలిపారు. జిల్లాలో వర్షపాతం అధికంగా నమోదవుతున్నప్పటికీ నిల్వ నీటి వనరుల కొరత ఉందని, అందువల్ల ఈ పథకం ద్వారా ప్రతి పాఠశాల స్థాయిలో అవగాహన సృష్టించి విద్యార్థుల ద్వారా కుటుంబాలకు సందేశం చేరవేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కమ్యూనిటీ సోక్ పిట్‌కు 18 వేలు, రూఫ్‌టాప్ రేన్‌వాటర్ హార్వెస్టింగ్ యూనిట్‌కు 25 వేలు మంజూరు చేస్తున్నామని, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నీటి ప్రాధాన్యం, వృథా కాకుండా వినియోగం, వర్షపు నీటి నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ప్రజలు వర్షాల కోసం కప్ప పూజలు, పాటల ద్వారా ప్రార్థించేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని జాగ్రత్తగా వినియోగించడం అత్యంత అవసరమని తెలిపారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు నిల్వ ఉండి పంటల సాగుకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సహకారమే ఈ కార్యక్రమ విజయానికి మూలం అన్నారు. జల్ సంచయ్%–%జన్ భాగీదారీ పథకం విజయవంతమైన అమలుకు గాను ఈ నెల 18న జిల్లా కలెక్టర్‌కు అవార్డు లభించనున్న సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందేశ్రీ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన చేసిన సాహిత్య సేవలను కొనియాడారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా రాబోయే దశాబ్దంలో నీటి కొరత సమస్యను అధిగమించవచ్చన్నారు. ప్రతి కొత్త ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంతలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మన బడి – మన నీరు పోస్టర్ ను ఆవిష్కరణ చేసి, పాల్గొన్నవారందరూ “నీటి సంరక్షణ ప్రతిజ్ఞ” చేశారు. కార్యక్రమం ముగింపులో కవి అందేశ్రీకి రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ స్టూడెంట్ ఛాంపియన్ అవార్డులు, క్రీడా విజేతలకు ఛాంపియన్ ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్, డిడీ అంబాజీ, ఐటిడిఓ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీయడమే యువజన ఉత్సవాల లక్ష్యం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీయడానికి యువజన ఉత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో యవ్వన దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, జీవితంలో స్పష్టమైన లక్ష్యం పెట్టుకుని దానిని సాధించడానికి కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువజన ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ గుణాలు, బృందాత్మకత పెంపొందుతాయని తెలిపారు. గత ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాకు రెండో స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈసారి మరింత ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

**–పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యం – అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

మాట్లాడుతూ, క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యమైందని తెలిపారు.

ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడంలో, ఆత్మవిశ్వాసం పెంచడంలో దోహదపడతాయని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని, అదే స్ఫూర్తితో ఈ యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వివేకానంద భారత యువతకు ప్రేరణ. ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి, విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు తమ ఆవిష్కరణలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో మౌలిక వసతుల సదుపాయాల కల్పనే లక్ష్యం

పెద్దవూర : గిరిజన తండాలలో మౌలిక సదుపాయాలే లక్ష్యంగా జీవన నైపుణ్యాల పెంపుదల ధ్యేయంగాపీఎం ధర్తీ అభ.. ఆది కర్మయోగి అభియాన్సహకరిస్తుందని జిల్లా మాస్టర్ ట్రైనర్ నగేష్,మండల బ్లాక్ మాస్టార్ ట్రైనర్ కొల్లు బాలకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలోజరిగిన సమావేశం లో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పీఎం జన్ జాతీయ గౌరవ్ వర్ష ” దివస్ ను గిరిజన స్వతంత్ర సమరయోధులు,ఆదివాసి అస్తిత్వ ఉద్యమానికి వేగుచుక్క, అని అన్నారు. బ్రిటిష్ పాలనకు జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనుల భూమి, హక్కులు, మరియు గౌరవాన్ని కాపాడే ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు.

# పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడి

## చనిపోయినటువంటి వాళ్లందరికీ కూడా శ్రద్ధాంజలి ఘటిస్తూ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : చూస్తే డాక్టర్ చదువులు చదివినటువంటి వాళ్ళు ఈరోజు ఈ దేశంలో ఉన్నటువంటి వాళ్ళని చంపడానికి ఏ రకంగా కుట్ర చేసిందో మనమంతా కూడా అర్థం చేసుకోవాలనీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గుర్తు చేశారు. ఈ నెల 10 తేదీన ఢిల్లీలో జరిగినటువంటి కారు బాంబు వల్ల చనిపోయినటువంటి వాళ్లందరికీ కూడా శ్రద్ధాంజలి ఘటిస్తూ మిగతా ఆసుపత్రులలో ఉన్నటువంటి వాళ్లంతా కూడా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ నట్లు తెలిపారు. గురువారం రాత్రి. వినాయక్ చౌక్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల శంకర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఢిల్లీలో జరిగినటువంటి దాడి ఆ యొక్క బాంబు బ్లాస్టు మిగతా వార్తలన్నీ విన్న తర్వాత దేశమంతా ఒకేసారి ఉలిక్కిపడ్డదన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదు ఈ దేశంలో చదువుకొని ఈ దేశంలో నివసిస్తున్నటువంటి కొన్ని శక్తులు పాకిస్థాన్ కు తొత్తులుగా మారారన్నారు. ఈ దేశ సంపద ద్వారా ఉన్నత చదువులు చదువుకొని డాక్టర్ చదువు సహజంగా డాక్టర్ అంటే దేవునితో సమానంగా ప్రాణాలు కాపాడే వాళ్ళని భావిస్తామన్నారు.ఈరోజు చూస్తే డాక్టర్ చదువులు చదివినటువంటి వాళ్ళు ఈరోజు ఈ దేశంలో ఉన్నటువంటి వాళ్ళని చంపడానికి ఏ రకంగా కుట్రలు చేసిందో మనమందరికి తెలుసు అన్నారు. సైనేడ్ కన్నా 600 ఎక్కువ ఉత్తేజ గలటటువంటి ఆ యొక్క విషయాన్ని తయారుచేసినటువంటి గుర్తించిందన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి గుళ్ళల్లో ప్రసాదాలల్లో కలపాలని తీర్థ ప్రసాదాలను కలపాలని అదేవిధంగా మంచినీటిలో కలపాలని దాని ద్వారా లక్షల మంది ప్రాణాలు తీయాలని ఆ యొక్క కుట్రను nia భగ్నం చేసిందన్నారు. ఏదైతే ఈ రోజు టీవీలలో పేపర్లలో దాన్ని చూస్తే అసలు ఎంత పెద్ద ఘోర విపత్తు నుంచి ఈ దేశం బయటపడ్డదో మనం అర్థం చేసుకోవాలన్నారు. భారతదేశం ప్రపంచానికే నాయకత్వం వహించే దిశగా ముందుకు సాగుతున్నటువంటి తరుణంలో ఏ రకంగా చేసిందో మనందరికీ తెలుసు ఈ సందర్భంగా కొన్ని రాజకీయ పార్టీలకు



చెప్పదలుచుకున్నాం డాక్టర్లుగా చదివినటువంటి ఆ యొక్క వర్గం ప్రాణాలు తీయడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి వాళ్లకు కొన్ని రాజకీయ పార్టీల మద్దతు పలుకుతా ఉన్నాయి. దేశ ప్రజలారా ప్రతి ఒక్క విషయంలో మనం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది బయట శత్రువుల కన్నా అంతర్గతంగా ఈ దేశంలో ఉన్నటువంటి కొన్ని వర్గాలు ఉన్నటువంటి కొన్ని వర్గాలు ఈ దేశ వినాశనమే కోరి ఈ దేశ సంపదను తింటూ ఈ దేశంలోఉన్నటువంటి నీళ్లు తాగుతూ ఈ దేశానికి ఆ ఒక కన్నుతో కనిపెడుతే ఉండాలి ఇంకా ఘోరాలు జరిగే అవకాశం ఉంది.. కార్యక్రమంలో మఠాధిపతి రాళ్ల బండి మహేందర్ సంతోష్. హనుమాన్లు. సంతోష. సాయి. మల్లికార్జున్.. తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 13: మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మెట్ పల్లి మండలానికి సంబంధించిన 585,000/- ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయల విలువగల 27 కల్యాణ లక్ష్మిచెక్కులతో పాటు.మెట్ పల్లి పట్టణనికి చెందిన378,000/-మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేళ రూపాయల విలువ గల 18 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను మొత్తం 9,63,000/- తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# పర్యావరణం పరిరక్షణ కాన్సెప్ట్ "కలివి వనం ". సినిమా

## దర్శకుడు రాజ్ నరేంద్రను సన్మానించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 13: పర్యావరణం కాపాడాలని కాన్సెప్ట్ తో సినిమా తీయడం అభినదనీయం ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలకు 50% రాయితీ ప్రభుత్వం కల్పించాలి పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ఏ విధంగా పరిరక్షింప చేయాలని భావంతోని కలివి వనం అనే సినిమా తీయడం దర్శకుడు రాజ్ నరేంద్రను అభినందించవలిసిన విషయం సమాజం అనేది పర్యావరణం తోని ముడిపడి ఉందని చెప్పక తప్పదు ప్రస్తుతం పెరిగిపోతున్నటువంటి కాలుష్యం రకరకాల కాలుష్యం నివారింపు చేయడానికి ప్రకృతి పర్యావరణం పరిరక్షణ ఒకప్పుడు అడవులు గాని గుట్టలు గాని ప్రకృతి మనకు పరిణవిస్తుండే మారుతున్న పరిస్థితులు కాలానికి అనుగుణంగా అటవీ సంపదను హరించడం ఒకవైపు ఇంకోవైపు పర్యావరణ ప్రధానంగా గుట్టలు ఉంటేనే వాటిపై చెట్లు ఉంటాయి మట్టి కొరకు గుట్టలను త్రవ్వి తీయడం ముఖ్యంగా మన జగిత్యాల జిల్లా కేంద్రం తీసుకుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి నలువైపులా ప్రకృతి రమణీయంగా గుట్టలతో నిండి ఉంటుండే అలాంటిది గుట్టలు మట్టి కోసం తవ్వడంతో చెట్లు వృక్షాలు నిర్వీర్యం అవుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చెట్లు గుట్టలు చెరువులు అన్యక్రాంతం కాకుండా కాపాడుతున్న క్షేత్ర స్థాయిలో పరిరక్షణ కావడం లేదు దర్శకుడు రాజ్ నరేంద్ర ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని పర్యావరణం పై సినిమా రూపకంగా చూపించడం హృదయ పూర్వక అభినందించ విషయం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ లాంటి సినిమాలకు 50% రాయితీ ఇవ్వాలని కోరారు.



# పనుల పురోగతిపై సమావేశం జిల్లా అదిలాబాద్ కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పాల్గొన్న అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నేరడిగొండ, బేలా, బీంపూర్, బోథ్, జైనథ్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కిచెన్ షెడ్, ప్రహరీగోడ వంటి మౌలిక సదుపాయాల కల్పన, పనుల పురోగతిపై గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మూడవ దశ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ, పాఠశాలల్లో ప్రాథమిక వసతులు సమగ్రంగా అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల విద్యార్థుల సౌకర్యం, భద్రత దృష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడలు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, అధికారులు, ఆయా మండలాల ఎంఈఓలు, కోఆర్డినేటర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు నిందితులకు10,6,5 రోజుల జైలు శిక్ష

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ జిల్లా నవంబర్ 13 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ కౌట్ల గ్రామానికి చెందిన పి.భీమన్న అనే వ్యక్తికి 10 రోజులు,నిర్మల్ గ్రామీణ ప్రాంత పోలీసు స్టేషన్ పరిధిలోని మెస్రం మనోహర్ కు 6 రోజులు, నర్సాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుస్లీ గ్రామానికి చెందిన కండెల రాజేశ్వర్ కు 5 రోజులు వీళ్ళందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పోలీసులు పట్టుబడాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈరోజు విచారణలో రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ నర్సయ్య గారు నిందితునికి మోటార్ వాహనాల చట్టం ప్రకారం 10 రోజుల జైలు శిక్ష విధించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ...**

"మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు.ప్రమాదకరంగా వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు

# దాడులకు భయపడేది లేదు.....

## బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజానికి చోటు లేదు...ఇచ్చోడ మండల AMC మార్కెట్ చేర్మెన్ కుంరం సత్యవతి కోటేశ్వర్....!

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో నిన్న కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణి సందర్భంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులు వేదిక పై కూర్చోవడం గురించి సంబంధిత అధికారులను అడిగితే కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని ఆ విషయానికి సంబందించి ఇచ్చోడ మండల AMC మార్కెట్ చేర్మెన్ సత్యవతి కోటేశ్వర్ గారు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ లో నిన్న జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ కు సంబందించి కాంగ్రెస్ నాయకులు అధికారులను అడగగా అక్కడ లబ్ధిదారులు మహిళలు ఉన్నారన్న విషయం మర్చిపోయి కొంతమంది బిఆర్ ఎస్ నాయకులు ఏకంగా కుర్చీలు లేపి టేబుల్ లను తన్నుతూ కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడటం రౌడీల్లా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్

వ్యవహరించడం సిగ్గు చేటని ఇలాంటి వ్యక్తుల వలన రాజకీయనాయకులం అంటే ప్రజలు చీదరించుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇకనుండి బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజాన్ని సాగనివ్వమని మరొక్క సారి ఇలాంటి దాడులకు పాల్పడితే ఇచ్చోడ మండల కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని ఊర్లల్లో కూడా తిరగనివ్వరిని హెచ్చరించారు.చేతనైతే అభివృద్ధి కి సహకరించండి కానీ ప్రజలను భయబ్రాంతులకు గురిచేయకండి అని హితవు పలికారు ఈ ప్రెస్ మీట్లో కాంగ్రెస్ పార్టీ ఇచోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ్ రెడ్డి గారు మరియు బోథ్ నియోజకవర్గ SC సెల్ చేర్మెన్ కొత్తూరి లక్ష్మణ్ మరియు బోథ్ నియోజకవర్గ మైనారిటీ చేర్మెన్ ముస్తఫా గారు మరియు pacs వైస్ చేర్మెన్ బద్దం పురుషోత్తం రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునేశ్వర్ క్రాంతి కిరణ్ గారు ఇచ్చోడ మండల్ మైనారిటీ అధ్యక్షులు షేక్ రషీద్ గారు మాజీ MPTC జహిద్ గారు సీనియర్ నాయకులు మునేశ్వర్ కోటేష్ షేక్ మహబూబ్ మరియు మాజీత్ ఖాన్ మెస్రం రెడ్డి

# మన బడి మన జలం కార్యక్రమన్నీ ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రతిజ్ఞ చేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్




పాల్గొన్న విద్యార్థులు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ మండలంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో నిర్వహించిన మన బడి మన జలం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ఇంకుడు గుంతల నిర్మాణనికి భూమిపూజ చేశారు అనంతరం నిర్వహించిన వేదికపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలతో ప్రతి పల్లెల్లో ప్రతి ఇంటో ఇంకుడు గుంతలు నిర్మించుకోలి అని అన్నారు నీటి వడిసి పెట్టుకుంటేనే భవిష్యత్తులో మరింత మంచి ప్రయోజనాలు ఉంటాయి అని అన్నారు ఈ మహోథర కార్యక్రమం కేసీఆర్ నాయకత్వంలో మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు నాడు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు మన ప్రాంతంలో చాలా చోట్ల చెక్యంలు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణాలుమొదలుపెట్టారుఅని అన్నారు. పాల్గొన్నారు

# పలు వివాహాది శుభాకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శుభకార్యలు పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి పలు వివాహాది శుభాకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారివెంట మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, నలిమేల నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,రంజిత్, కుదురుపాక సురేష్, రహిం ఖాన్, ఉన్నారు



# నిర్మల్ న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీసు దాడి ఖండిస్తూ.కోరుట్ల బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 13: నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీస్ దాడిని నిరసిస్తూ, కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవ్యవస్థపై దాడులుగా భావిస్తున్నామని, న్యాయ పరిరక్షణ, న్యాయవాదుల భద్రతకై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో దాడులు జరిగితే ఏకమై పోరాడతామని, అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా చట్టం అమలు కొరకు



విధులు బహిష్కరించిన కోరుట్ల బార్ అసోసియేషన్

ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని సభ్యులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బసవతారక ఇండో అమెరికా హాస్పిటల్ ఉచిత క్యాన్సర్ శిబిరం




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 13 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన, బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామ ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. క్యాన్సర్ పై అవగాహన కోసం విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు ర్యాలీ తీశారు. బసవతారక హాస్పిటల్ వైద్యులు, రేడియాలజిస్ట్, మేనేజర్లు శిబిరంలో పాల్గొని చికిత్స అందించారు.

## 13 మంది ట్రాక్టర్ డ్రైవర్ ల బైండోవర్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 13: జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో గత నెల అక్టోబర్ 11న 13 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు మాజీ కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి ఇంటి ముందు రోడ్డును నిర్బంధించి, ఇంట్లోకి చొరబడి మహిళలపై దురుసుగా మాట్లాడి ఆందోళన చేపట్టారు. తాము ఉద్దేశపూర్వకంగానే ఆందోళన చేపట్టి తప్పు చేశామని పోలీసుల ముందు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు తహసిల్దార్ సమక్షంలో నవంబర్ 11న అయ్యప్ప గుడి ఏరియాకు చెందిన 13 మంది వ్యక్తులను బైండోవర్ చేశారు. ఇది వారి మొదటి తప్పిదమని, మరోసారి ఇలాంటి తప్పులు పునరావృతమైతే రూ. 5 లక్షల జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.

## రైతు ధీమాగా ఉండాలంటే పంట బీమా అవసరం... ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ప్రమాద సమయాల్లో రైతులకు అండగా నిలిచేందుకు పంటల బీమా ఉంటేనే రైతులకు ధీమాగా ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం లక్ష్మీం పూర్ గ్రామంలో ఓ రైతు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల నిల్వ ఉంచిన పత్తి దగ్ధం అయింది. విషయం తెలుసుకునే ఎమ్మెల్యే గురువారం బాధిత రైతు ఇంటికి వెళ్ళి ప్రమాదంలో దగ్ధమైన పత్తిని పరిశీలించి రైతుతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట అమ్ముకునేందుకు సిద్ధంగా ఉండగా అగ్ని ప్రమాదంలో దగ్ధం అవ్వడం ఎంతో నష్టాన్ని చేకూరుస్తోందన్నారు. అందుచేతనే ప్రమాద సమయాల్లో భీమా ఉంటే రైతులకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం పంటల బీమా కోసం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించకపోవడంతో రైతులకు బీమా అందలేకపోయిందని ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకం ఈ రాష్ట్రంలో అమలు కావడం లేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని అమలు చేసే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కరుణాకర్ రెడ్డి . రాందాస్.విజయ్.అశోక్ రెడ్డి.రాకేష్.రెడ్డి. రమేష్.ఉన్నారు.



పత్తి కాలిపోయిన రైతును ఓదరుస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

## తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక పోరాటం ఆగదు..



భువనగిరి :అమృత్ తెలంగాణ: కేంద్రం వద్ద ఉన్న బీసీ బిల్లులు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక బీసీల రిజర్వేషన్ ఉద్యమం ఆగేది లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవసరమైతే ప్రతిపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్తామన్నారు. చలో ఢిల్లీ నిర్వహించి బీసీలను ఢిల్లీకి తీసుకువెళ్లి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు మన బీసీల పోరాటం ఆగొద్దని, దీక్షకు విచ్చేసిన బీసీ కుల సంఘాల నాయకులకు, వివిధ పార్టీల నుండి వచ్చిన బీసీ ప్రతినిధులకు ఆయన, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమమలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఓవైసీ చిస్తీ, మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 13 ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 278,000 రూపాయల విలువైన 11 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకునేవారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

## పరుగుపందెంవిభాగములో స్టేట్ లెవల్ కు ఎంపికైన మణి చంద్ర.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 13: మెట్ పల్లి శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్లోని విద్యార్థి సంపంగి మనిచంద్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలోని 1500 మీటర్ల పరుగు పందెం విభాగం లో స్టేట్ లెవెల్ లోకి ఎంపికైన సందర్భంగా విద్యార్థి సంపంగి మని చంద్ర ను శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ తరఫున కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ సన్మానం చేసి అభినందించారు. డైరెక్టర్ పుల్ల కపిల్ మాట్లాడుతూ మా విద్యార్థి స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ రన్నింగ్ విభాగంలో ఎంపికైనందుకు వారిని అభినందిస్తున్నామని అథ్లెటిక్స్ రన్నింగ్ లో మరింత ఉన్నత లెవల్లో ఎదగాలని కోరుకుంటున్నామని అలాగే వారి కృషికి పాటుపడిన పీఈటి భవాని,విజయ్, మధు,టీచర్లను కూడా అభినందిస్తున్నామని అన్నారు.

## ఏంటి జాన్వి ఫన్ కోసమే అలా చేస్తుందా..?



బాలీవుడ్ స్టార్ తనయ జాన్వి కపూర్ సినిమాతో ఈక్వల్ గా సోషల్ మీడియాలో తన పాపులారిటీ చూపిస్తుంది. సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే సోషల్ మీడియా క్రేజ్ తోనే ఆమె అదరగొట్టేస్తుంది. అయితే జాన్వి మాత్రం రివర్స్ లో తను సోషల్ మీడియాని అసలు పట్టించుకోనని అంటుంది. జాన్వి కపూర్ ఇన్ స్టాగ్రాం లో 20 మిల్లియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. వారిని అలరించేందుకే రకరకాల ఫోటో షూట్స్ చేస్తుందేమో అనుకుంటే అసలు తను సోషల్ మీడియాని పట్టించుకోను.. తను కేవలం ఫన్ కోసమే ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తానని అంటుంది. గ్లామర్ ట్రీట్ తో ఫాలోవర్స్ ని వెర్రి వాళ్లని చేస్తున్న జాన్వి ఈ ఫోటోలు కేవలం ఫన్ కోసమే అంటూ చెప్పి షాక్ ఇచ్చింది. తను ఎంత సరదాగా ఫోటోలు షేర్ చేసినా ఫాలోవర్స్ మాత్రం వాటిని చాలా సీరియస్ గా ఫాలో అవుతున్నారు. జాన్వి ప్రతి ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ వస్తున్నాయి. గ్లామర్ ఎటాక్ లో జాన్వి తన ప్రత్యేకతని చూపిస్తుంది. స్టార్ కూతురు అయ్యుండి ఇలా రెచ్చిపోతే నెటిజెన్లు దారుణంగా కామెంట్స్ చేస్తారని తెలిసినా తను అనుకున్నది చేయడంలో వెనక్కి తగ్గట్లేదు జాన్వి కపూర్. అయితే ఈ ఫోటోలు అంతా కూడా తను కావాలని కాకుండా చాలా సరదాగానే షేర్ చేస్తున్నా అని చెప్పుకొచ్చింది. రీసెంట్ గా మిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వి ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా ఆమె నటనకు మంచి మార్కులు కొట్టేసింది. ఇక సౌత్ సినిమాల మీద జాన్వి ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంది. ఛాన్స్ వస్తే తెలుగు సినిమాలో చేయాలని అనుకుంటుంది అమ్మడు. ఇక్కడ ఎన్.టి.ఆర్ తో జత కట్టాలని జాన్వి ఇంట్రెస్ట్ చూపిస్తుంది. సినిమాల్లో కన్నా జాన్వి తన ఫోటో షూట్స్ లోనే తన అందాలకు పని చెబుతుంది. గ్లామర్ షో విషయంలో తనకంటూ ఒక పర్ఫెక్ట్ స్కెచ్ ఉన్నట్టుగా జాన్వి మాటలని బట్టి అర్ధమవుతుంది. రోజు రోజుకి తన స్కిన్ తోనే ఫాలోవర్స్ ని తన బుట్టలో పడేసుకుంటున్న అమ్మడు సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా తన క్రేజ్ కొనసాగిస్తుంది.

## టాలీవుడ్‌పై చాలా ఆశలు పెట్టుకుంది..!


ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. మెగాస్టార్ చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' సినిమాలో బాస్ పార్టీ, బాలకృష్ణతో 'డాకు మహారాజ్' సినిమాలో దబిడి దిబిడి సాంగ్ చేయడం ద్వారా టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ ఐటెం సాంగ్ హీరోయిన్‌గా ఊర్వశి రౌతేలా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్ అనగానే ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఊర్వశి రౌతేలా మాస్ ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు తెలుగులో ఈమె చేసిన దాదాపు అన్ని సాంగ్స్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. పైగా హీరోయిన్స్ రేంజ్‌లో ఈమె పారితోషికంను అందుకోవడం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. పారితోషికం భారీగా దక్కుతున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ఈమె చాలా ఆసక్తిగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో తాను బిజీ స్టార్ అన్నట్లుగా జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గొప్ప తాను తెగ చెప్పుకుంది. చాలా మంది దర్శకులు నన్ను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి సినిమాల్లో నన్ను నటింపజేసేందుకు పోటీ పడుతున్నారంటూ కాస్త అతిగా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన ఈ వ్యాఖ్యల గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 60 డేస్ ప్లాన్! డాకు మహారాజ్ తర్వాత ఊర్వశి కొత్త సినిమాలతో వచ్చిందే లేదు. బ్లాక్ రోజ్ అనే సినిమాలో నటిస్తుంది. కానీ అది ఎప్పటికీ వస్తుంది అనే విషయమై క్లారిటీ లేదు. అయినా కూడా ఈ అమ్మడు టాలీవుడ్‌లో తనకు వచ్చే అవకాశాల గురించి, ముందు ముందు చేయబోతున్న సినిమాల గురించి చాలానే ఆశలు పెట్టుకుని ఉంది. హిందీలో ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ టాలీవుడ్ పైనే ఈమెకి మోజు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా పేరు



దక్కించుకున్న ఈ అమ్మడు హీరోయిన్‌గానూ ఆఫర్లు వస్తాయేమో అనే నమ్మకంతో కనిపిస్తుంది. ముందు ముందు ఈ అమ్మడి జోరు ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. 2013లో సింగ్ సాబ్ ది గ్రేట్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలంలోనే అత్యధిక సినిమాల్లో నటించి మెప్పించింది. పలు సినిమాల్లో గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక సాంగ్స్ చేయడం ద్వారా కూడా మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. తమిళ్‌లో ఈమె ది లెజెండ్ అనే సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చినా కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి ఊర్వశి రౌతేలా హిందీ, తమిళ్, తెలుగు, బెంగాలీ భాషల్లోనూ నటించడం ద్వారా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం ఈమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో తెలుగు సినిమాలను ఎక్కువ చేయాలని ఆశ పడుతోంది.

## మమితా బైజు డిమాండ్ బాగుంది..!

ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది క్యూట్ బ్యూటీ మమితా బైజు. దాదాపు ఏడెనిమిది ఏళ్లుగా మళయాళంలో నటిస్తూ వచ్చిన మమితా బైజు అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తో కెరీర్ కొనసాగిస్తుండగా ప్రేమలు సినిమా ఎప్పుడైతే రిలీజైందో అప్పటి నుంచి అక్కడ మిగతా భాషల్లో కూడా అమ్మడి పాపులారిటీ పెరిగింది. తన క్యూట్ లుక్స్ తో యూత్ ఆడియన్స్ కి ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది మమితా బైజు. ప్రేమలుతో తెలుగు యువత మనసులు కూడా గెలుచుకుంది ఈ చిన్నది. ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. కానీ అప్పటికే ఆమె తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు ఓకే చేయడం వల్ల ఇక్కడ సినిమాలు కుదరలేదు. ఐతే మమితాకు కూడా పర్సనల్ గా తెలుగు సినిమాల్లో నటించాలన్న ఆలోచన ఉందని తెలుస్తుంది.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## చూపు తిప్పుకోనివ్వని అందం.. 90ఎంఎల్ ఇచ్చినంత కిక్



తెలుగు లో 90ఎంఎల్ సినిమా తో పాటు ఛలో ప్రేమిద్దాం సినిమాలను చేసిన ముద్దుగుమ్మ నేహా సోలంకి. ఈ అమ్మడు మెల్ల మెల్లగా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అవుతోంది. అందమైన ఈ అమ్మడి యొక్క అందాల గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే అన్నట్లుగా ఈ ఫోటో చూస్తుంటే అనిపిస్తుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ లో ఉంది. తాజాగా ఈ ఫోటోను షేర్ చేసి తనకంటే గొప్ప అందగత్తె ఉందా అన్నట్లుగా నేహా సోలంకి ఛాలెంజ్ విసిరినట్లు గా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ముద్దుగుమ్మ యొక్క అందం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లీ వేజ్ షో తో పాటు నడుము అందం ను సైడ్ యాంగిల్ లో చూపిస్తూ మతులు పోగొడుతున్న ముద్దుగుమ్మ అందాల విందు కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క సినిమాల విషయానికి వస్తే గూడుపుఠాణి సినిమాలో నటిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com